పత్రికాప్రకటన                                    కాకినాడ, 14.12.2018

దేశ భావి పౌరులైన విద్యార్థులందరూ ప్రజాస్వామ్యం వ్యవస్థలో ఓటు హక్కు పవిత్ర, ఎన్నికల ప్రాధాన్యత గురించి సమగ్ర అవగాహన పెంపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా కోరారు.

ఈ నెల 22వ తేదీన కాకినాడలో నిర్వహించనున్న జ్ఞానభేరి సదస్సుకు రన్అప్ కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని హైస్కూల్, జూనియర్ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల ఫైనల్ ను శుక్రవారం ఉదయం స్థానిక అంబేత్కర్ భవన్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలకు జిల్లాకలెక్టర్ కార్తికేయ మిశ్రా స్వయంగా క్విజ్ మాస్టర్గా వ్యవహరించి కార్యక్రమాన్ని ఆద్యంతం ఉత్సాహభరితంగా నిర్వహించారు.

డివిజన్ల స్థాయి క్విజ్ పోటీలలో విజేతల నుండి ఇద్దరేసి విద్యార్థుల టీములు 7 డివిజన్ల నుండి ఈ ఫైనల్లో పాల్గొన్నాయి. కాకినాడ డివిజన్ తరపున హంసవాహిని విద్యాలయ, వాకలపూడి విద్యార్థులు యం.రతన్, పి.సాయిధీరజ్, రాజమహేంద్రవరం డివిజన్ తరపున సూర్యదీపు ఇంగ్లీషుమీడియం హైస్కూల్ విద్యార్థి జి.సాయి అభినయ్, గోవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని యామిని, రామచంద్రపురం డివిజన్ తరపున భాష్యం ఇంగ్లీషుమీడియం హైస్కూల్, రామచంద్రపురం విద్యార్థులు ప్రశాంత్ పటేల్, పి.సమీష్, అమలాపురం డివిజన్ నుండి గొల్లవిల్లి జడ్పి హైస్కూల్ విద్యార్థులు యం.హారిక, వై. భవానీ, పెద్దాపురం డివిజన్ నుండి చేబ్రోలు జడ్పి హైస్కూల్ విద్యార్థులు ఓ.భవానీ, పి.నాగచంద్రపూర్ణ, రంపచోడవరం డివిజన్ నుండి ఇందుకూరిపేట జడ్పి హైస్కూల్ విద్యార్థిని ఆర్ నవ్య శ్రీదేవి, రంపచోడవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి సాయిప్రసాద్ రెడ్డి, ఎటపాట డివిజన్ నుండి చింతూరు జడ్పి హైస్కూల్ విద్యార్థులు బి.భవానీ, కె.జ్ఞావ పాల్గొన్నారు.

ఓటు సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్, ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్), ఎన్నికలు ప్రధానాంశంగా రాజ్యాంగ అవగాహన, భారతీయ కళలు, సంస్కృతి, వారసత్వం (ఇన్టాక్) అంశాలపై ప్రశ్నావళితో 6 రౌండ్లుగా ఈ క్విజ్ను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. మొదటి రౌండ్లో జనరల్ నాలెడ్జి, రెండవ రౌండ్లో ఎలక్షన్స్, 3వ రౌండ్లో ఇండియన్ హెరిటేజ్, 4వ రౌండ్లో సెలక్టీవ్ బ్యాగ్ నుండి ఎంపిక చేసుకున్న అంశం, 5వ రౌండ్లో ఆడియో విజువల్ ప్రశ్నలు, 6వ రౌండ్లో రాపిడ్ ఫైర్ పశ్నావళితో ఆయన క్విజ్ నిర్వహించారు.

మొత్తం ఆరు రౌండ్లు ముగిసే సరికి 65 పాయింట్లతోరామచంద్రపురం డివిజన్ టీము ప్రథమ స్థానంలోను, 45 పాయింట్లతో రాజమహేంద్రవరం డివిజన్ టీము రెండవ స్థానంలోను నిలువగా, పెద్దాపురం, రంపచోడవరం, కాకినాడ టీములు మూడు 40 పాయింట్లతో మూడవ స్థానంలో టై అయ్యాయి. టైబ్రేక్ క్వశ్చన్ అంశంలో సరైన సమాధానం తెలిపిన పెద్దాపురం టీము తృతీయ స్థానాన్ని దక్కించుకుంది.

క్విజ్ ఫైనల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఇంటాక్ కాకినాడ చాప్టర్ అధ్యక్షులు ఎల్.శేషుకుమారి, కన్వీనర్ వివిఎల్ఎన్ మూర్తి, సభ్యులు ఎంవి లక్ష్మణరావు, భరతలక్ష్మి ట్రోఫీలను అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో సెట్రాజ్ సిఈఓ ఎస్.మల్లిబాబు, డిఈఓ ఎస్.అబ్రహం, ఎస్ఎస్ఏ పిఓ యం.శేషగిరి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎంఎస్ శోభారాణి, బిసి సంక్షేమ శాఖ డిడి చినబాబు, సమాచార శాఖ డిడి యం.ఫ్రాన్సిస్, విద్యాశాఖాధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)